# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 304 | బుధవారం | 19 జూన్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5





8లో..


## కాళేశ్వరం ఎస్సై డిస్మిస్

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

వివరాలు 2లో..




# ఫీ'జులుం'



## ప్లాటినం జూబ్లీలో ఫీజుల దోపిడీ

- గత సంవత్సరం బకాయిలంటూ విద్యార్థుల అడ్డగింత
- తరగతి గదిలోకి అనుమతించని నిర్వాహకులు
- పాఠశాల యాజమాన్యంతో పేరెంట్స్ వాగ్వాదం
- ఎంఈఓకు ఫిర్యాదు చేసినా స్పందించని వైనం

ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల దోపిడీకి హద్దూ అదుపూ లేకుండా పోతోంది. ఎల్ కేజీ, యూకేజీ పిల్లలనుంచి కూడా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ మధ్య తరగతి పేరెంట్స్‌ను అప్పుల పాలు చేస్తున్నారు. అయినా ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకుల ధన దాహం తీరడం లేదు. ఇందుకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది నగరంలోని చింతల్ ప్లై ఓవర్ సమీపంలోని ప్లాటినం జూబ్లీ హై స్కూల్. పాఠశాలలు ప్రారంభమై వారం రోజులు కూడా గడువక ముందే గత సంవత్సరం ఫీజులు బకాయి ఉన్నారంటూ సుమారు మూడు వందల మంది విద్యార్థులను బుధవారం క్లాస్ రూమ్‌లకు అనుమతించలేదు. దీంతో లైబ్రరీ గదుల్లోనే విద్యార్థులు పొద్దంతా గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంతటితో ఆగకుండా తల్లిదండ్రులకు ఫోన్ చేసి బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే తరగతి గదుల్లోకి అనుమతిస్తామంటూ ఖరాఖండిగా చెప్పడంతో ఆగ్రహించిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు. అక్కడి నుంచే వరంగల్ ఎంఈఓకు పలువురు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినా మేము ట్రాన్స్ ఫర్‌ల బిజీలో ఉన్నాం.. ఇప్పుడు ఏమీ చేయలేమంటూ ఆయన ఫోన్ కట్ చేయడం కొసమెరుపు.

- వరంగల్ వాయిస్, కాశిబుగ్గ



2లో

## మేయర్‌కు అర్హత లేదు

ఆమె కార్పొరేటర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

పట్టుబడుతున్న కార్పొరేటర్లు

కలెక్టర్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం నిర్వహించాలంటూ వినతి






2లో..

## డీసీపీలుగా బాధ్యతల స్వీకరణ



8లో


## ప్రగతిపథంలో ములుగు

ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి

ప్రతీ ఇంటికి సురక్షిత తాగునీరు అందించాలి

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

# ఫీ'జులుం'




### ప్లాటినం జూబ్లీలో ఫీజుల దోపిడీ

### గత సంవత్సరం బకాయిలంటూ విద్యార్థుల అడ్డగింత

### తరగతి గదిలోకి అనుమతించని నిర్వాహకులు

### పాఠశాల యాజమాన్యంతో పేరెంట్స్ వాగ్వాదం

### ఎంఈఓకు ఫిర్యాదు చేసినా స్పందించని వైనం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** జూన్ 12న స్కూళ్లు ప్రారంభమయ్యాయి. ఎండల తీవ్రత కారణంగా నాలుగు రోజులు ఒంటిపూట బడులే నడిచాయి. అందునా విద్యార్థులు సైతం అంతంత మాత్రంగానే హాజరయ్యారు. సోమవారం బక్రీద్ కావడంతో ప్రభుత్వ, ప్రైవేట్ బడులకు సెలవు. మంగళవారం నుంచే బడులు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయి. అప్పుడే నిర్వాహకులు ఫీ'జులుం'కు పాల్పడుతున్నారు. గత సంవత్సరం బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే తరగతి గదుల్లోకి అనుమతిస్తామంటూ సుమారు 300మంది విద్యార్థులను బుధవారం లైబ్రరీలకే పరిమితం చేసిన సంఘటన నగరంలోని చింతల్ ఫ్లై ఓవర్ సమీపంలోని ఆగా ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో నెలకొంది. అయితే ఈ విషయంపై వివరణ అడిగేందుకు స్కూల్ బోర్డుపై ఉన్న సెల్ ఫోన్ కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది.

#### పేరెంట్స్ వాగ్వాదం..

విద్యార్థులను తరగతి గదుల్లోకి అనుమతించకుండా లైబ్రరీకే పరిమితం చేయడంతో ఆగ్రహించిన పేరెంట్స్ పాఠశాల నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. కరోనా సమయంలో ప్రభుత్వమే రాయితీ కల్పించినా అప్పటి ఫీజులు కూడా మొత్తం చెల్లించాలంటూ పాఠశాల సిబ్బంది జులూం చేయడంపై మండిపడుతున్నారు. నిర్వాహకులు ఇష్టారీతిగా బకాయిలను చూపిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వాహకుల వేదింపులకు తాళలేక పోతున్నామంటూ ఆరోపిస్తున్నారు.




#### ట్రాన్స్‌ఫర్‌ల బిజీలో ఉన్నాం..

విద్యార్థులకు తరగతి గదుల్లోకి అనుమతించకపోవడంతో ఆగ్రహించిన పేరెంట్ వరంగల్ మండల విధ్యాశాఖాధికారి విజయ్ కుమార్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. అయితే దానిని ఏమాత్రం సీరియస్ గా తీసుకోని ఎంఈఓ మేము ట్రాన్స్ ఫర్ ల బిజీలో ఉన్నాం..ఇప్పుడు ఏమీ చేయలేమంటూ బదులివ్వడంపై విద్యార్థులు తల్లి, దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను సాల్వ్ చేయాల్సిన అధికారే పాఠశాల యాజమాన్యంలో లాలూచి పడి సంఘటన స్థలానికి రాలేనంటూ నిస్సిగ్గుగా ప్రకటించడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేసేందుకు పేరెంట్స్ సిద్ధపడుతున్నారు.

#### నియంత్రణ కరువు..

ప్రైవేట్ స్కూళ్ల నిర్వాహకులు వసూళ్లకు తెగబడ్డాయి. వివిధ రకాల ఫీజులు, తదితరాలతో తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో వీరి దృష్టి అంతా వసూళ్లపైనే ఉంది. విద్యార్థులు, టీచర్లపై వారికి దృష్టి ఉండడం లేదు. కరోనా కాలంలో దివాళా తీసామని ఏడుపు మొఖాలు పెడుతున్నాయి. ఫీజలును పెంచేసి డబ్బులు లాగేయాలన్న లక్ష్యంతో కార్పోరేట్ స్కూళ్లు తల్లిదండ్రులను వేధించడం అలవాటుగా చేసుకున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు తమ డబ్బు కోసం విద్యావ్యాపారాన్ని నిర్లజ్జగా కొనసాగిస్తున్నారు. తమ ఫీజులను రాబట్టుకునే క్రమంలో వారు ఎంత కఠినానికైనా దిగజారుతున్నారు. అంతా వీరీ పిల్లల కోసమే అని చెప్పి పరోక్షంగా తప్పించుకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మేయర్‌కు అర్హత లేదు

### ఆమె కార్పొరేటర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### పట్టుబడుతున్న కార్పొరేటర్లు

### కలెక్టర్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం నిర్వహించాలంటూ వినతి





**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ ఎస్ టికెట్ పై కార్పొరేటర్ గా గెలిచి మేయర్ అయిన గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరినందున స్థానిక సంస్థల ఫిరాయింపుల చట్టం ప్రకారం ఆమె కార్పొరేటర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ ఆధ్వర్యంలో పలువురు భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్లు బుధవారం వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేని కలిసి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తో వారు చాలాసేపు చర్చలు జరిపారు. ఫిరాయింపుల చట్టం ప్రకారం ఆమె కార్పొరేటర్ గా అనర్హురాలైనందు మేయర్ గా ఆమె బల్దియా బడ్జెట్ సమావేశం నిర్వహించేందుకు అనర్హురాలని పేర్కొన్నారు. గురువారం గ్రేటర్ ప్రధాన కార్యాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించే అర్హతను అమె కోల్పోయిందని వివరించారు. దీంతో హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోనే సమావేశం నిర్వహించాలని కమిషనర్ ను కోరారు.

#### కలెక్టర్‌కు వినతి..

అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను తిరుగుబాటు కార్పొరేటర్లు కలిశారు. బడ్జెట్ సమావేశం నిర్వహించే అర్హత సుధారాణికి లేదంటూ విన్నవించుకున్నారు. తమరి ఆధ్వర్యంలోనే ఈ సమావేశం నిర్వహించాలని కోరారు. అలా అయితేనే సహకరిస్తామంటూ ప్రకటించారు. లేకుంటే బడ్జెట్ సమావేశాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తానంటూ కలెక్టర్ వారికి సమాధానం చెప్పినట్లు కార్పొరేటర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, 16వ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్, 17వ కార్పొరేటర్ గద్దె బాబు, 32వ కార్పొరేటర్ పల్లం పద్మ రవి, 57వ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి, 64వ కార్పొరేటర్ ఆవాల రాధికా రెడ్డి, 65వ కార్పొరేటర్ గుగులోతు దివ్వారాణి, 58వ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు, 37వ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, 34వ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, 51వ కార్పొరేటర్బోయినపల్లి రంజిత్ రావు, 6వ కార్పొరేటర్ చెన్నం పధుసూదన్, 47వ కార్పొరేటర్ సంకు నర్సింగ రావు, 53వ కార్పొరేటర్ సోధ కిరణ్, 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీపీలుగా బాధ్యతల స్వీకరణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా, వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వీరిద్దరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీసీపీలుగా నియమితులయ్యారు. సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా 2007 సంవత్సరంలో గ్రూప్ 1 అధికారి హెూదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టి కాగజ్ నగర్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏసీపీగా, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అదనపు ఎస్పీగా పనిచేసి, రైల్వే విభాగంలో ఎస్పీగా పనిచేశారు. వెస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్ 2010 గ్రూప్ 1 అధికారి హెూదాలో తొలుత డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సీసీఎస్ ఏసీపీగా, ములుగు, మహబూబాబాద్ డీఎస్పీగా పని చేసి అదనపు ఎస్పీ పదోన్నతిపై భూపాలపల్లి జిల్లాకు వెళ్లారు. అక్కడి నుంచి పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ గా పనిచేశారు.

# నోట్ బుక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి 32వ డివిజన్ లోని ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేసీఆర్ ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం ఆనందదాయకమన్నారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా 32వ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలోని బాల, బాలికలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు ప్రధానోపాధ్యాయులు జయ ప్రకాష్, ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్, డివిజన్ పెద్దలు పరదేశి రాజేష్, బుధారపు హరికృష్ణ, యుగేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

### సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. ఇన్ని రోజులు ఎదురు చూసిన వర్షాలు నేటి నుంచి నగరంలో కురుస్తున్నాయని, వర్షాల వల్ల నీరు కలుషితమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అందువల్ల మహిళలు ఇంట్లో తాగే నీటి పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. మున్సిపల్ వాటర్ ను కాచి చల్లార్చి తాగితే శ్రేయస్కరమని, అలాగే ఈ కాలంలో దోమల వలన వచ్చే సమస్యలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో ఐరన్ విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో వాటిని ముట్టుకోవద్దని, అలాగే ఇంట్లో బట్టలు ఎండేసుకుని ఇనప వైర్ల పరిస్థితి ఒకసారి గమనించాలని సూచించారు. ముఖ్యంగా వర్షం పడుతున్న సమయంలో చిన్న పిల్లలను వస్తువులు తెమ్మని బయటకు పంపకపోవడం శ్రేయస్కరమని, ఎక్కడ ఏ మ్యాన్ హోల్ ఉందో గమనించే విచక్షణ చిన్నారులకు ఉండదని తెలిపారు. అలాగే, మురికి కాలువలలో నీరు వస్తున్నందున ప్రమాద బారిన పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

## నట్టల మందు పంపిణీని విజయవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,అంగన్వాడి పాఠశాలల్లోని పిల్లలు అందరికి నట్టల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలని వైద్యాధికారి సరోజ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి జాతీయ నట్టల నివారణ దినోత్సవం ( ఎన్ డీడీ ) సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సరోజ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నట్టలు ఉండటం వలన ఆకలి మందగించడం, బరువు తగ్గటం, రక్తలేమితో బాధ పడుతారన్నారు. దీంతో పిల్లల ఎదుగుదల మీద చాలా ప్రభావం పడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నట్టల మందు తినిపించాలన్నారు. 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 400 ఎంజీ మాత్ర, 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గేను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.


## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన వారాల



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం, బీఆర్ఎస్ రాష్ట్ర అధినేత కేసీఆర్ ను బుధవారం ఎర్రవల్లిలో గల ఆయన వ్యవసాయ క్షేత్రంలో రఘునాథ్ పల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ భవిష్యత్తు మనదే కష్టపడి పని చేయండని, పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటానని హామీ ఇచ్చారని వారాల రమేష్ తెలిపారు.

# చిల్పూరు తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



**వరంగల్ వాయిస్, జనగామ :** రైతుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రశ్నించిన రైతులపై దురుసుగా ప్రవర్తించి అక్రమ కేసులు పెట్టిన మండల తహసీల్దార్ సరస్వతి, డీటీ విమలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ చిల్పూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మండలంలో పెండింగ్ లో ఉన్న రైతుల భూసమస్యలు పరిష్కరించాలని రైతులపై అక్రమ కేసులు పెట్టిన తహసీల్దార్, డీటీలపై తగిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ రిజ్వాన్ భాషాకు సీపీఎం నేతలు బాధిత రైతులతో కలిసి మెమోరాండాన్ని అందజేశారు. మండల భూసమస్యలను కలెక్టర్ కు వివరించారు. చిల్పూర్ మండలం పెండింగ్ ఉన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీపీఎం చిల్పూరు మండలం కార్యదర్శి సాధం రమేష్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజులు ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ చిల్పూరు మండలంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ డీఎస్ పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించకుండా తహసీల్దార్, డీటీలు రైతులను ఇబ్బంది పెట్టడం సరైనది కాదన్నారు. పైగా, రైతులపై అక్రమంగా కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్న తహసీల్దార్, డిటీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టును భర్తి చేయాలన్నారు. రైతును కోరిన వెంటనే పహాణీ, నఖల్ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. చిల్పూర్ మండల భూ సమస్యలపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే సమస్యలని పరిష్కరించాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యచందునాయక్, సీపీఎం జిల్లా పట్టణ నాయకులు బాల్నే వెంకట మల్లయ్య, మంగ బీరయ్య, బాధిత రైతులు గుంటి భీమయ్య, బి.రాజకుమార్, ఎల్. రమేష్, పి.పవన్, ఏ.అరుణపుర్ణ, జి.శివకుమార్, జి.రాజు, శంకర్, ఎస్.రాజు, వి.సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి సాగులో మెలకువలు పాటించాలి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** రైతులు పత్తి సాగులో మెలుకువలు పాటించడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చునని మహాదేవ్ పూర్ సహాయ వ్యవసాయ సంచాలకుడు శ్రీనివాస రాజు అన్నారు. బుధవారం మండలంలోని నాచారం, అన్సన్ పల్లి గ్రామాలలో క్షేత్ర స్థాయిలో ప్రత్తి చేనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విత్తనం మొలక వచ్చే వర్షపాతం నమోదు అయినందున రైతులు త్వరగా పత్తి విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. పత్తిని అధిక సాంద్రత పద్దతిలో విత్తుకోవడం వలన మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి ముంజ మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మనీషా, రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శ్రీనివాస్ మృతిపై పలువురి సంతాపం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజాపక్షం పాత్రికేయుడు హనుమకొండ శ్రీనివాస్ అకాల మరణంతో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో ఘనమైన నివాళి ఘటిస్తూ పాత్రికేయులంతా రెండు నిమిషాలు మౌనం పాటించి నేటి క్రీడలు వాయిదా వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, కార్యవర్గ సభ్యులు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. శ్రీనివాస్ మరణం వారి కుటుంబానికి, జర్నలిస్టు సమాజానికి తీరని లోటని సీనియర్ జర్నలిస్టు సీహెచ్ సోమనర్సయ్య అన్నారు. శ్రీనివాస్ కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, నిరుపేదగా జీవితం గడుపుతున్న వీరికి సొంత ఇల్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం, జర్నలిస్టు యూనియన్ నాయకులు అండగా నిలవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సొంతింటి కళ ఇళ్ల స్థలాలను ఇప్పటికైనా పాలకులు నెరవేర్చాలని కోరారు. ఇందుకోసం అన్ని జర్నలిస్టు యూనియన్ల నాయకులు చిన్న చిన్న సమస్యలను, ఇగోలను పక్కన పెట్టిన ఐక్యంగా నిలిచి సాధించాలని సోమనర్సయ్య అన్నారు.



# వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవం



**వరంగల్ వాయిస్, వంగర :** మాజీ ప్రధాని, భారత రత్న పీవీ స్వస్థలం వంగర గ్రామంలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవ కార్యక్రమాలు ఉదయం నుంచి ఘనంగా జరిగాయి. తిథుల ప్రకారం వేడుక 18,19 మంగళ, బుధవారల్లో నిర్వహించాలని పండితులు సూచించడంతో మంగళవారం గ్రామ దేవతలకు బ్రహ్మశ్రీ కిరీణ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు కుటుంబ సమేతంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న పాత్రలతో జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు కుటుంబ సభ్యులు హాజరవడంతో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు తమకు తోచిన విధంగా క్షీరాభిషేకం, జలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. పీవీ కుటుంబ సభ్యుల పక్షాన పీవీ సోదరుడి కుమారుడు పీవీ మదన్ మోహన్ క్షీరాభిషేక, జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. గడి మైసమ్మకు మొక్కులు సమర్పించారు. ఈ వేడుకలో మాజీ సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ రాజు, ప్రజా సంఘాల నాయకులు రమేశ్, చక్రపాణి, సుధాకర్, మాజీ వార్డ్ సభ్యులు కొండల్, కళ్యాణి, కుమార్, కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి రమేశ్, బుచ్చిరెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకట రెడ్డి, సతీష్ రెడ్డి, గ్రామ పెద్దలు సమ్మయ్య, వీరారెడ్డి, పీవీ మ్యూజియం బాధ్యులు లక్ష్మీకాంత్, శీను పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణిలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ అధికారి, సీడీపీఓలు, సూపర్ వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయాలన్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లల హాజరును క్రమం తప్పకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పోషకాహారం పంపిణీ చేయాలని చెప్పారు. పిల్లల ఎదుగుదల ఎత్తు బరువులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. శారీరక, మానసిక ఎదుగుదలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్స్ యాక్టివిటీస్‌లో పిల్లలు ఆట పాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే కోడిగుడ్ల నాణ్యత ప్రమాణాలను పరిశీలించుకోవాలని తెలిపారు. పాలు, పప్పు, కూరగాయలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి రోజు మధ్యాహ్నం అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని టీచర్లకు సూచించారు. ప్రసవం తర్వాత బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలను తెలియజేయాలని తెలిపారు. సామ్ అండ్ మామ్ పిల్లలకు 180 రోజుల పాటు ప్రత్యేక శ్రద్ధ, పర్యవేక్షణతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీలు నిర్వహించాలని, అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, సీడీపీఓలు, అంగన్వాడీసూపర్‌వైజర్స్ పాల్గొన్నారు.

## శాయంపేటలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం స్థానికంగా ఉన్న వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ తనపై వచ్చిన విమర్శలు పట్టించుకోకుండా ఒక పరిణతి చెందిన రాజకీయ నాయకుడిగా ఎంతో ఎదిగారన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి సమయంలో కేంద్ర క్యాబినెట్ లో అవకాశం వచ్చిన సున్నితంగా తిరస్కరించారన్నారు. రాజకీయ కక్ష సాధింపులను సైతం ధైర్యంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. జోడో యాత్రతో దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తూ.. అహంతో ఉన్న నాయకులకు కనువిప్పు కలిగేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వైనాల కుమారస్వామి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, హైదర్, మామిడిపల్లి సాంబయ్య, రవిపాల్, రఫీ, రాజు, శంకరాచారి, పత్తి శీను, వరదరాజు, మోత్కూరి భాస్కర్, ఎండీ సాదిక్, భాషని మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయిబరేలి పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు మడికొండ సంపత్, బొచ్చు అనంతరావు, దొమ్మటి కృష్ణ కాంత్ (నాని), బొచ్చు అనిల్ పాల్గొన్నారు.

## పర్వతగిరిలో..



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి పట్టణ అధ్యక్షుడు కూసం రామ్ చందర్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా పర్వతగిరి మండల కార్యాలయంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా, మణిపూర్ నుంచి బొంబాయి వరకు భారత్ జూడో నాయ్ యాత్ర చేశారని తెలిపారు. పేదవాడి ఆత్మగౌరవాన్ని పెంచడానికి భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపిస్తున్న నేత రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, దారం పూర్ణచందర్, సతీష్ రావు, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షుడు నీరటి ప్రశాంత్, చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గురువ రావు, నిరంజన్, సుల్తానా, నరసయ్య, వీరస్వామి, అజయ్, వీరస్వామి, అశోక్, రాజేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పూరీ జగన్నాథ్ యాత్ర



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఫ్రెండ్స్ ఫైనాన్స్ కార్పొరేషన్, కాశిబుగ్గ ఆధ్వర్యంలో 100మంది సభ్యులు కుటుంబసమేతంగా పూరీ జగన్నాథ్, కోణార్క్ సూర్య దేవాలయం సందర్శించారు. అధ్యక్షులు లకుం భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దోజు శ్రీనివాస్, కోశాధికారి మామిడి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో కాశిబుగ్గలో 13 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించుకుంటున్న కార్పొరేషన్ మిత్ర బృందం మంగళ, బుధ వారాలు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్, పూరీ జగన్నాథ్ దేవాలయం, కోణార్క్ సూర్య దేవాలయాలలో విహార యాత్ర జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా వేడుకగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని కమిటీ సభ్యులు గోపిరెడ్డి రజనీ కాంత్, చేతిక రాజేందర్, బొప్పరాతి నగేష్, అర్జున్ తదితరులు తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్ధన్నపేట నియోజకవర్గం 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకా హరిబాబు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను గోపాల్ పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్ హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్, వడ్లకొండ రమేష్ గౌడ్, గోపాల్ పూర్ మాజీ సర్పంచ్ దూలం సదానందం గౌడ్, దూలం పరమేష్ గౌడ్, రుద్రోజు మణింద్రనాథ్, చిలువేరు శ్యామ్, పింగిలి అశోక్ రెడ్డి, తుపాకుల దశరథం, నలుబల దామోదర్, యూత్ నాయకులు బూర్ల శ్రీను, మోరె అనిల్, పల్లకొండ విజయ్ సూర్య, భూక్య రామకృష్ణ, ఇమ్మడి సుందర్, ఇమ్మడి రాజీవ్, దేవునూరి కిషోర్, చిట్యాల విజయ్, దుర్గేష్, భూక్య రవి పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కొండా దంపతులు ఆదేశం మేరకు టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ వరంగల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో పేద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వాడవాడలా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారని తెలిపారు. రాహుల్ గాంధీ భారత ప్రధాని కావాలని ఆకాంక్షించారు. త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబమని, ప్రాణ త్యాగం చేసిన కుటుంబాన్ని మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ జి పద్మావతి, మెడికల్ ఆఫీసర్ మైదం రాజు, ఆఫీస్ సూపరెండెంట్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందేల లాజర్, జంగం ప్రభాకర్, ఎర్రం కమల్, పప్పు వేణు, సర్దార్ జస్వీర్ సింగ్, మహిళా కాంగ్రెస్ నాయకులు గూడ శారద, జంగం రజిత, గూడ రమ్య, ఎండీ నయీం, ఇనుముల విజయ, కట్కూరి అన్వేష్, పోలేపాక విశాల్ బాబు, కొండమీది సదానందం, దౌడు నాగరాజ్, చెరుకు సందీప్, ఎర్రం మణిదీప్, గూడ నవీన్, శ్యామల, మార్క్, ఎలదండ శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భావి తరాలకు ఆశాజ్యోతి రాహుల్ గాంధీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బడుగు బలహీన వర్గాల, యువతీ యువకుల, నిరుద్యోగుల, రైతన్నల ఆశా జ్యోతి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎర్రబెల్లి స్వర్ణ, కేకు కట్ చేసి అందరికి తినిపించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా మహిళా అధ్యక్షులు బంక సరళ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పెరుమాండ్ల రామ కృష్ణ, ఓబీసీ చైర్మన్ బొమ్మతి విక్రమ్, రెడ్ క్రాస్ మెంబర్ ఈవీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 12, 13, 22, 23వ డివిజన్ అధ్యక్షుల సమక్షంలో వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో 13వ డివిజన్ అధ్యక్షుడు జన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పుట్టినరోజు కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ తూర్పు నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు కాసు శిల్ప, వరంగల్ తూర్పు నియోజకవర్గం అధికార ప్రతినిధి తాబేటి వెంకట్ గౌడ్ విచ్చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తాబేటి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అని, అతను సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇంకా ఎన్నెన్నో పదవులు చేపట్టి తూర్పు నియోజకవర్గంలో గొప్ప శక్తిగా ఎదగాలని కోరుకున్నారు. అదేవిధంగా వరంగల్ 12, 13, 22, 23వ డివిజన్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బర్త్ డే కార్యక్రమంలో పాల్గొని పండ్లు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 12 డివిజన్ అధ్యక్షుడు ఇప్ప సుధాకర్, 13వ డివిజన్ అధ్యక్షుడు జన్ను సుబ్రహ్మణ్యం, 22వ డివిజన్ అధ్యక్షుడు నమ్మేట శ్రీనాథ్, 23వ డివిజన్ అధ్యక్షులు తోట సురేష్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశిబుగ్గ చౌరస్తాలో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పుట్టినరోజు సందర్భంగా ఎర్రబెల్లి యువసేన ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను కాశిబుగ్గ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, రత్నంరత్నకిషోర్, కోమాకుల నాగరాజు, ఎరుకల రమణారెడ్డి, ఫైర్ల సాజన్, మామిడాల సతీష్, మడిపల్లి నాగరాజు గౌడ్, గోపు అరుణ్, మెరుగు ప్రకాష్, చిమ్మని శ్రీకాంత్, నవీన్ గౌడ్, మస్నా దిలీప్, కందుకూరి శ్రీనివాస్, సొల్లేటి రాఘవాచారి, నాగవల్లి అరుణ్, సాయి గాదే, అఖిల్, గుర్రపు రవికుమార్, మండల రాము, చింతనూరి రాము పాల్గొన్నారు.

## సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన



**వరంగల్ వాయిస్, మరిపెడ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. డాక్టర్ రవి మాట్లాడుతూ కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సికిల్ సెల్ అనిమియాను నిర్మూలించడానికి ఎంతగానో కృషిచేస్తున్నాయని తెలిపారు. సికిల్ సెల్ అనామియా అనేది ఒక వంశ్యానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయి. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువుని సరఫరా చేస్తుంటాయి. అయితే కొంత మందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్) ఆకారంలోకి మార్పు చెందుతాయి. ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికి ల్ సెల్ గాను, ఒకటి మాములుగాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీళ్లకు మాములుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికి ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలకు రక్తకణంలోని రెండు జన్యువులు వంపు తిరిగి ఉంటాయి. అటువంటి పిల్లలకు పుట్టుకతోనే సమస్య లు మొదలవుతాయి. సాధారణ రక్త కణాల జీవితం 120 రోజులైతే సికిల్ సెల్ రక్తకణాల జీవిత కాలం 20–25 రోజులు మాత్రమే. అందువల్ల వీరికి తరచుగా రక్తం తగ్గి, కామెర్లు, కీళ్ల దగ్గర, ఛాతి దగ్గర, నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట, చేతులు, కాళ్ల వాపులు, వయసులో పెరుగుదల జాప్యం, దృష్టి సమస్యలతో ఇబ్బందులు పడుతారు. మన జిల్లాలో, మండలంలో సికిల్ సెల్ స్క్రీనింగ్ 40 సంవత్సరాలలోపు వయసు ఉన్నవారికి చేయడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంత కుమారి, సూపర్ వైజర్స్ సుదర్శన్, వెంకటేశ్వర్లు, బాలాజీ, ల్యాబ్ అనిత, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళా రైతు ఆత్మహత్య

**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందులతో మహిళ రైతు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానిక స్థానికుల వివరాల ప్రకారం ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన బండి రజిత 36 భర్త శ్రీను గత 8 సంవత్సరాల నుంచి భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. ఈ క్రమంలో అప్పులు ఎక్కువ అయిన విషయంలో రజిత తరచూ బాధపడుతూ అప్పులు ఎప్పుడు తీరేది అంటూ చెపుతుండేదని, ఈనెల 15 సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో బండి రజిత అప్పు తీర్చే మార్గం లేదని, మనసు విరక్తి చెంది క్రిమి సింహారక మందుల గోలీలు వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స అందించారు. అయితే ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా 18న రజిత మరణించిందని తెలిపారు. మృతురాలుకి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఆకుల లక్ష్మయ్య జీవితం ఆదర్శనీయం

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజన్న



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ ఆకుల లక్ష్మయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ముందుకు తీసుకుపోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుణగంటి రాజన్న అన్నారు. బుధవారం ఆకుల లక్ష్మయ్య 18వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుణగంటి రాజన్న ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆకుల లక్ష్మయ్య చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య పూలమాలవేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. రాజన్నమాట్లాడుతూ నాడు మహబూబాబాద్ తాలూకాలో సీపీఎం అభివృద్ధికి తన ఇల్లే పార్టీ కార్యాలయంగా మార్చి, పార్టీ నిర్మాతల్లో ఒకరిగా పార్టీని విస్తరింప చేశారు. చివరి కంటూ ఎర్ర జెండా ఆశయానికి కట్టుబడి ఆదర్శ నేతగా ఆకుల లక్ష్మయ్య కొనసాగారని కొనియాడారు. ఓంకార్ పార్టీని వీడిన అనంతరం సీపీఎం పునర్నిర్మాణంలో ఆకుల లక్ష్మయ్య కృషి ఎనలేనిదన్నారు. అనేక ఆటుపోట్లు, బూర్జువా పార్టీల, పోలీసు నిర్బంధాలు, పార్టీపై దాడులు, తీవ్ర నిర్బంధాల మధ్య మానుకోటలో సీపీఎంను నిర్మించిన నాయకుల్లో ఆకుల లక్ష్మయ్య ఒకరని అన్నారు. ఈ వర్ధంతి సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మాట్లాడుతూ వారి ఆశయాలు, ఆదర్శాలు ఎంతో ప్రేరణకు గురి చేసేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, సమ్మెట రాజమౌళి, దుడ్డెల రామ్మూర్తి, భూక్య హరినాయక్, సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, బూర్గుల లక్ష్మణ్, బానోతు ప్రకాష్, భానోత్ కిరణ్ కుమార్, మచ్చ వెంకన్న, గాడిపెల్లి శ్యామ్, రాపోలు ఐలయ్య, వెంకటాద్రి శ్రీనివాస్ నాయుడు, మామోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లలో కల్తీ ఆహారాన్ని అందిస్తే కఠిన చర్యలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బిర్యానీ సెంటర్లు, హోటళ్లల్లో కల్తీ ఆహారాన్ని అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ శాంతి కుమార్ ఫుడ్ ఇన్ స్పెక్టర్ రోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం కమిషనర్ శాంతి కుమార్ ఆదేశానుసారం తొర్రూర్ పట్టణంలోని బిర్యానీ సెంటర్లు, హోటళ్లల్లో ఫుడ్ ఇన్ స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ కల్తీ అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తే బిర్యానీ సెంటర్లు హోటళ్లు, రెస్టారెంట్లు సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేస్తామని మహబూబాబాద్ జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ రోహిత్ రెడ్డి హెచ్చరించారు. వివిధ హోటల్లో తయారు చేస్తున్న ఆహార పదార్థాలలో రసాయనాలతో కూడిన ఫుడ్ కలర్స్ వాడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అలాగే పలు తోపుడు బండ్ల దగ్గర ఉన్న మిర్చి, బోండాలను మున్సిపల్ ట్రాక్టర్ లో పడ వేయించారు. ఆహార పదార్థాలలో దుమ్ము, ధూళి పడకుండా వాటిపై కవర్ చేయాలన్నారు. మూడు బిర్యాని సెంటర్లపై కేసు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా చికెన్ సెంటర్లు, మటన్ విక్రయించే దుకాణా దారులు దుమ్ము, ధూళి, ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాగ్రత్తలు తీసుకొని దుకాణదారులపై పెనాల్టీలు విధించి షాపును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఎవరైనా ప్లాస్టిక్ వినియోగించినట్లయితే వారికి జరిమానాలు విధిస్తామని షాప్ కూడా సీజ్ చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటేషన్ దేవేందర్, వార్డు ఆఫీసర్ నవీన్, జవాన్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** లాల్ బహదూర్ కళాశాల ఎన్సీసీ ఆర్మీ విభాగం పదో తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎన్సీసీ క్యాడిట్లకు యోగా దినోత్సవం ప్రాముఖ్యతపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు తెలిపారు. భారత సంస్కృతిలో అత్యంత శక్తివంతమైన వారసత్వ సంపద యోగా అని, వేద కాలం నుంచి ప్రపంచానికి అందించిన దివ్య ఔషధం ఇదని తెలిపారు. 21 జూన్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం భారతీయులు గర్వపడాలని, ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం మన భారతీయుల గొప్పతనమని అన్నారు. ఆరోగ్యవంతమైన దేశం, ప్రపంచం కోసం యోగాసనాల్లో పాల్గొనాలని అన్నారు. యువత యోగాసనాల ప్రాముఖ్యతను సమాజంలోకి తీసుకుపోయి చైతన్యవంతులు చేయాలని పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి దీని విశిష్టతను మరింత పెంచాలని, ఆర్మీ సూచన మేరకు దేశవ్యాప్తంగా ఎన్సీసీ క్యాడేట్స్ వివిధ చైతన్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ క్యాడేట్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, సీనియర్ అండ్ ఆఫీసర్, జూనియర్ అండర్ ఆఫీసర్ సంతోషిని, వాటర్ మాస్టర్, క్వాటర్ మాస్టర్ సృజన, శృతి , విద్య, భాగ్యలక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు మండలం బండారుపల్లి పరిధిలో16 ఎకరాల స్థల విస్తీర్ణంలో రూ.47 కోట్ల నిధులతో జరుగుతున్న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్మాణ పనులలో వేగం పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్ ను, సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నిర్మాణ పనులకు అంతరాయం ఏర్పడితే బిల్డింగ్ అంతర్గత పనులను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టరేట్ నిర్మాణ బ్లూ ప్రింట్ ను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ ఆకృతి, తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి తమకు రోజు వారీగా తెలియజేయాలని, పనులలో నిర్లక్ష్యం వహించకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డీఈ వెంకటరమణ, ఏఈ రాకేష్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు కృషి చేద్దాం




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి. కళావతి బాయి " ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం" సందర్భంగా బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబాబాద్ లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేవలం ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ప్రజల్లో అవగాహన తీసుకురావడం చాలా కష్టం, వీరితో పాటుగా ప్రైవేట్ వైద్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని అందించాల్సిందిగా పిలుపునిచ్చారు. అంతే కాకుండా ఇప్పుడే పుట్టిన పిల్లల నుంచి 40 సంవత్సరాలలోపు ప్రతి ఒక్కరూ తప్పకుండా సికిల్ సెల్ ఎనీమియా పరీక్ష చేయించుకొని వ్యాధి ఉన్నదా లేదా అనేది నిర్ధారించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఎర్రయ్య , మహబూబాబాద్ జీజీహెచ్ ఇంచార్జి సూపరెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ సికిల్ సేల్ ఎనీమియా లక్షణాలు ఉన్నట్లయితే గర్భం ధరించడానికి ముందే జన్యు సలహాదారుని సలహా తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.కళావతి బాయి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియాతో పిల్లలకు పుట్టుకతోనే సమస్యలు మొదలవుతాయని తెలిపారు. కాబట్టి, ఈ వ్యాధి ఉన్నట్లయితే తగిన చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన సమస్యలతో బాధపడవలసి వస్తుందన్నారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష మాట్లాడుతూ ఈ సికెల్ సెల్ ఎనీమియాకు చికిత్స లేదు కాబట్టి, లక్షణాలను నొప్పులు, పరిణామాలపై దృష్టి పెట్టాలన్నారు. డాక్టర్ శ్రవణ్ కుమార్, సికిల్ సెల్ ఎనీమియా విభాగం జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా ఉండడం వలన ఆ వ్యక్తులకు ఛాతిలో తీవ్రమైన నొప్పి, అధిక రక్తపోటు, అంధత్వం, అవయవ నష్టం, పిత్తాశయంలో రాళ్లు ఏర్పడడం, ఆడవాళ్లకు గర్భధారణ సమస్యలు, గుండెపోటు మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి పీఓ, ఎన్ సీవీబీడీసీ, బి.సత్యవతి, ఏటీడీఓ, కె.విజయ, జీసీడీఓ, కృష్ణార్జునరావు సీహెచ్ఓ, మహేందర్ రెడ్డి, పురుషోత్తం, ఆరోగ్య విద్యా బోధకులు, కావేటి మంగమ్మ, డీపీ హెచ్ఎన్ఓ, పలు స్కూల్ ప్రధానాచార్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గంజాయి పట్టివేత కేసులో ఇద్దరికీ ఒక్కొక్కరికి పది సంవత్సరాలు జైలు శిక్ష, ఒక లక్ష జరిమానా విధిస్తూ జిల్లా మహబూబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ బుధవారం తీర్పునిచ్చారు. నెక్కొండ మండలం బొల్లికొండకు చెందిన గుగులోతు నిజ్జు, కేసముద్రం మండలం బోనమంచ తండాకు చెందిన భూక్యా చంటి ఇద్దరు కలిసి 2022 మార్చి 9 ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్నారు. ఈ క్రమంలో అప్పటి ఎస్సై కె.తిరుపతి తనిఖీ చేసి వారి వద్ద నుంచి 17 కిలోల 100 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. ఎస్సై తిరుపతి కేసు నమోదు చేయగా అప్పటి సీఐ ఎస్.రవికుమార్ విచారణ చేపట్టి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత సీఐ నర్సయ్య ఆధ్వర్యంలో కోర్టు డ్యూటీ అధికారి 6 సాక్షులను ప్రవేశపెట్టగా పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. వాదోపవాదాలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇద్దరికీ ఒక్కొక్కరికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, ఒక్కొక్కరికి లక్ష జరిమానా విధిస్తూ తీర్పు విలువరించారు. సాక్షులను ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడటంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన కోర్టు డ్యూటీ ఆఫీసర్ దేవా, అధికారులను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు. నిందితులకు శిక్ష పడినపుడే ప్రజలకు నిజమైన న్యాయం జరిగినట్లని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. తప్పు చేసిన వారికీ శిక్ష పడే వరకు వదిలిపెట్టాబోమని హెచ్చరించారు.

## రేపు నగరానికి వీఎం రెడ్డి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ ఎన్సీసీ గ్రూప్ పరిధిలోని ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఎన్సీసీ యూనిట్స్, కార్యాలయాల ఇన్ స్పెక్షన్ కోసం ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ ఎన్సీసీ డిప్యూటీ డైరెక్టర్, ఎయిర్ కమొడోరూ(commodore)వీఎం రెడ్డి రేపు, వస్తున్నట్లు వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నింబల్కర్ తెలిపారు. రేపు వరంగల్ గ్రూప్ కార్యాలయాన్ని, నగరంలోని ఇతర బెటాలియన్లు తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. 21 ఉదయం భద్రకాళి బండ్ రోడ్డులో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యోగా దినోత్సవంలో ఎన్సీసీ క్యాడెట్స్ పాల్గొని ఇతర విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంలో ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ డిప్యూటీ డైరెక్టర్ ఎయిర్ కామాడోర్ వీఎం రెడ్డి పాల్గొనడం మన గ్రూపుకు ఎంతో గర్వకారణం అని గ్రూప్ కమాండర్ తెలిపారు. ఈ ఆడమ్ ఇన్ స్పెక్షన్ లో కల్నల్ సంజయ్ గుప్తా, అడిషనల్ డిప్యూటీ డైరెక్టర్ పీఅండ్ సీ విభాగం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హెడ్ క్వాటర్ సికింద్రాబాద్ కూడా పాల్గొననున్నట్లు తెలిపారు. రేపు ఉదయం అంబేద్కర్ సర్కిల్ దగ్గర వరంగల్ హెడ్ క్వాటర్ కార్యాలయంలో ఉదయం గౌరవ వందన స్వీకరించి తదితర కార్యక్రమంలో పాల్గొంటారని గ్రూప్ కమాండర్ తెలిపారు.

## గురుకులాల ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** జఫర్ గఢ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ రూమ్, వంట గదులను పరిశీలించారు. పాఠశాలలోని వసతులతో పాటు నాణ్యమైన భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నాణ్యమైన విద్యా, మెరుగైన వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గురుకులాలు, కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూళ్లలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడానికి, పాఠశాలల వారీగా సమస్యలను తెలుసుకునేందుకే తనిఖీలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ జిల్లా పరిధిలోని 5మండలాల గురుకులాలు, కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపల్స్, ప్రధాన ఉపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లతో ఉదయం 10:30 గంటలకు సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే గారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలి




**వరంగల్ వాయిస్, జనగామ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం స్థానిక ఆఫీసులో జనగామ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఇర్రి అహల్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండీ షబానా పాల్గొని మాట్లాడారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. సామాన్య ప్రజలు కొనలేని స్థితిలో కూరగాయల ధరలు, పప్పులు, ఎల్లిగడ్డ, అల్లం ధరలు ఉన్నాయన్నారు. కందిపప్పు కిలో రూ.200, అల్లం ఎల్లిగడ్డ రూ.200, టమాటో రూ.100, బీరకాయలు రూ.80 ఈ విధంగా ధరలు పెరుగుతుంటే ప్రభుత్వం కల్లప్పగించి చోద్యం చూస్తుందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ఒక్క పూట కూడా కడుపునిండా తిండి తినలేని పరిస్థితిలో ధరలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ధరలను తగ్గించాలని, రేషన్ షాపుల ద్వారా 14రకాల సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో పందిళ్ల కళ్యాణి, మోకు భవాని, కొండ వరలక్ష్మి, సీహెచ్ శ్రీలత, చంద్రకళ పాల్గొన్నారు.

## కలెక్టర్ ప్రావీణ్యను కలిసిన అనితా రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాకు నూతన కలెక్టర్ గా విచ్చేసిన పి.ప్రావీణ్యను బుధవారం సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులతో కలిసి జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ తో సమావేశమై సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ కేసులపై మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ కోసం డేకేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరగా కలెక్టట్ సానుకూలంగా స్పందించారు. వృద్ధుల సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ట్రిబ్యునల్ కేసులు, పనితీరు గురించి డాక్టర్ అనితా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు దర్యాప్తు చేసి వృద్ధులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, డీడబ్లూఓ మధురిమ, సీనియర్ సిటిజన్ ఫోరం ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రమౌళి, సెక్రటరీ దేవాచారి, సరళ, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో సేవలందిస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కు కార్మికులతో కలసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ పెరిగిన జీవన ప్రమాణ స్థాయిని దృష్టిలో ఉంచుకొని ప్రతి కుటుంబం కనీస అవసరాలు తీరటానికి రూ.26వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వ నియమించిన కమిషన్ సూచించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరిపెడ మున్సిపల్ కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె గత సంవత్సర కాలంగా ఇవ్వడం లేదని, పిఫ్ బకాయి ఉందన్నారు. ఈఎస్ఐ సౌకర్యం లేక కార్మికులు వారి కుటుంబాలు అనారోగ్య పాలైతే ప్రైవేట్ హాస్పిటల్స్ లో లక్షలు ఖర్చు చేస్తూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న వర్షాకాలం సీజన్ లో ప్రతి కార్మికుడికి రెయిన్ కోట్, ఇతర రక్షణ పరికరాలను వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతినెల 5న కార్మికులకు వేతనాల ఇవ్వాలని ఆయన కోరారు. స్పందించిన మేనేజర్ సంపత్ కుమార్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, రామ్ లాల్ ,ఉప్పలయ్య, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన పెసరు విజయచందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి , డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కసగాని రాజ్ కుమార్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# విడుదలకు ముందే సర్‌ప్రైజ్‌లు

## అలనాటి నటి శోభన లుక్ విడుదల

'కల్కి' విడుదలకు ముందు సర్‌ప్రైజ్‌లు ఉంటాయని దర్శకుడు నాగ్‌అశ్విన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో ఒక్కో సర్‌ప్రైజ్‌ను రివీల్ చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. తాజాగా ఇందులో అలనాటి నటి శోభన ఉన్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. ప్రభాస్ హీరోగా నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌లో ఇప్పటికే వివిధ భాషలకు చెందిన పలువురు అగ్ర నటీనటులు భాగమయ్యారు. ఇప్పుడు అలనాటి నటి శోభన కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఉన్నారంటూ ఆమె లుక్‌ను విడుదల చేశారు. 'ఆమె పూర్వీకులు కూడా ఆమెలానే వేచి ఉన్నారు' అనే క్యాప్షన్‌ను జోడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'కల్కి'లోని అతిథి పాత్రల గురించి చెప్పాలని నాగ్ అశ్విన్‌ను అడగ్గా 'వేచి ఉండండి' అని ఆయన నవ్వుతూ బదులిచ్చారు. ఇప్పుడు విడుదలకు మరో 8 రోజులే ఉండడంతో ప్రమోషన్‌లో భాగంగా ఒక్కో పాత్రను రివీల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకప్పుడు అగ్ర హీరోల సరసన నటించి మెప్పించిన శోభన తెలుగులో చివరిసారి 2006లో వచ్చిన 'గేమ్'లో కనిపించారు. మళ్లీ 18 ఏళ్ల తర్వాత 'కల్కి 2898 ఏడీ' తో టాలీవుడ్‌కు రీ ఎంట్రీ ఇవ్వనుండడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ భైరవగా, అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా నటించారు. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. దిశా పటానీ రోక్సీ పాత్రతో అలరించనున్నారు.

# స్టోరీ బాగుంది


## కితాబిచ్చిన విజయ్ సేతుపతి

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సి16'గా ఇది ప్రచారంలో ఉంది. అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించి చాలా రోజులైంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రంపై దర్శకుడు తాజాగా ఓ అప్‌డేట్ ఇచ్చారు. హీరో విజయ్ సేతుపతి నటించిన 'మహారాజ' హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు ఆ చిత్రబృందాన్ని ఇంటర్వ్యూ చేశారు. ఈసందర్భంగా 'ఆర్‌సి16' గురించి విజయ్ మాట్లాడుతూ సినిమా స్టోరీ ఎంతో బాగుందని బుచ్చిబాబును ప్రశంసించారు. 'నాకు ఈ స్టోరీ మొత్తం తెలుసు. విడుదలకు ముందే చెబుతున్నాను ఇది సూపర్ హిట్ అవుతుంది. కథను అద్భుతంగా రాశారు' అని అన్నారు. అలాగే దీని షూటింగ్ ఆగస్టులో ప్రారంభించనున్నట్లు బుచ్చిబాబు తెలిపారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. షూటింగ్ ప్రారంభించే రోజు దీని గురించి ప్రకటన



చేస్తారని అభిమానులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించనున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా.. గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమా సిద్ధం కానున్నట్లు సమాచారం. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. 'గేమ్ ఛేంజర్' పూర్తైన తర్వాత రామ్‌చరణ్ ఈ సినిమాను మొదలుపెట్టనున్నారు.

# కాశ్మీర్‌లో మిస్టర్ బచ్చన్





దర్శకుడు హరీష్ శంకర్ తన మిత్రుడు రవితేజ కాంబినేషన్‌లో 'మిస్టర్ బచ్చన్' సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పుడు చివరి దశకు చేరుకున్నట్టుగా కనపడుతోంది. కేవలం పాటలు మాత్రమే చిత్రీకరించాల్సి వున్న ఈ సినిమా, ఆ పాటల కోసం సినిమా యూనిట్ కాశ్మీర్ చేరుకున్నారు. అక్కడ అందమైన ప్రదేశాలలో హరీష్ శంకర్ పాటల చిత్రీకరణ చేయనున్నారు. తన సామాజిక మాధ్యమం అయిన 'ఎక్స్' లో హరీష్ శంకర్ ఈ చిత్రంపై కొన్ని పోస్టులు పెట్టారు. అందులో కాశ్మీర్‌లో ఉన్నట్టు చూపించిన కొన్ని ప్రదేశాల బోర్డులను 'ఎక్స్'లో పోస్టు చేస్తూ చాలా ఉత్సాహంగా వున్నట్టుగా చెప్పారు. ఇంతకు ముందు సాహితి గారు తన సినిమాలకి రాసిన పాటలని కూడా గుర్తు చేశారు. 'గబ్బర్ సింగ్' సినిమాలో రాసిన కెవ్వు కేక.. పాట, అలాగే 'దువ్వాడ జగన్నాథం' సినిమాకి రాసిన అస్మైక యోగ... పాట అప్పట్లో పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. 'మిస్టర్ బచ్చన్' సినిమా నుండి షో రీల్ అని ఒక ప్రచార వీడియోని విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఒక్క మాట కూడా వినపడకుండా, కేవలం నేపథ్య సంగీతంతో వుండే ఆ వీడియోకి మంచి ప్రశంశలు వచ్చిన సంగతి తెలిసిందే. రవితేజ పక్కన భాగ్యశ్రీ బోర్సే అనే అమ్మాయిని తెలుగు తెరకి పరిచయం చేస్తున్నారు. అజయ్ దేవగన్ నటించిన 'రైడ్' అనే సినిమాని హరీష్ శంకర్ 'మిస్టర్ బచ్చన్' గా తెరకెక్కిస్తున్నారు.



# తంగలాన్ విక్రమ్ లుక్ ఔట్

చియాన్ విక్రమ్ తాజాగా నటిస్తున్న చిత్రం 'తంగలాన్' కోలార్ గోల్డ్ ఫ్యాక్టరీ పని చేసిన తమిళ కూలీల ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు దర్శకుడు పా.రంజిత్. మాళవిక మోహనన్ , పార్వతీ తిరువోతు హీరోయిన్లు. ప్రతి నాయకుడిగా పశుపతి నటించారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని ఈ యేడాది జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు. అయితే, పోస్ట్ ప్రొడక్షన్, గ్రాఫిక్స్ పనులు పూర్తి కాకపోవడంతో చిత్రం విడుదలను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ నుంచి విక్రమ్ కొత్త లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేయగా అది వైరల్‌గా మారింది. లుక్‌లో విక్రమ్‌ని చాలా క్లోజ్‌గా చూపించారు. కళ్లలో కళ్లు పెట్టి తీక్షణంగా చూస్తున్నట్లుగా ఉన్న ఈ పిక్.. విక్రమ్‌లోని విలక్షణతని మరోసారి తెలియజేస్తోంది. స్టూడియో గ్రీన్ పతాకంపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో భారీ బ్జడెట్‌తో ఈ సినిమా నిర్మిస్తున్నారు. కాగా, ఈ మూవీని ఇప్పటికే పలు అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ప్రదర్శించగా అనేక అవార్డులు, రివార్డులు వరించడం విశేషం. మూవీ క్రిటిక్స్ నుంచి సైతం ఈ సినిమాకు ప్రశంసలు దక్కుతున్నాయి. ఆగస్టులో విడుదలయ్యే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ చిత్ర గ్లింప్స్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు పా. రంజిత్ మాట్లాడుతూ.. 'తంగలాన్' సినిమాను చరిత్రలో జరిగిన కొన్ని యదార్థ ఘటనల నేపథ్యంతో తెరకెక్కిస్తున్నాం. ఆ అడ్వెంచర్ స్టోరీని రూపొందించడంలో హీరో విక్రమ్‌తో పాటు మూవీ టీమ్ నాకు ఎంతో సపోర్ట్ చేసింది. హీరో విక్రమ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఆ కష్టం ఏంటో రేపు సినిమా చూసిన అందరికీ తెలుస్తుందని అన్నారు.

# ప్రగతిపథంలో ములుగు

**ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి**

**ప్రతీ ఇంటికి సురక్షిత తాగునీరు అందించాలి**

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**




**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** రాష్ట్రంలోనే ములుగు జిల్లాను ప్రగతిపథంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని, ప్రతీ ఇంటికి సురక్షిత తాగు నీటిని అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం వేంకటాపూర్ మండల కేంద్రంలో రూ.49.53 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ అంతర్గత తాగునీటి పైపు లైన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో పైపు లైన్ లీకేజీల కారణంగా కలుషిత నీరు తాగి జనం అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు
మన ప్రాంతంలో జరగకుండా అధికారులు అప్రమత్తమై పైపు లైన్ లికేజీలు ఉంటే వెనువెంటనే మరమత్తులు పూర్తి చేయాలని సూచించారు. వెంకటాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గృహాలకు నల్లా కలెక్షన్ లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులను గమనించి నూతన పైపు లైన్ నిర్మాణం చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పైప్ లైన్ ద్వారా 12 వార్డ్ లలోని 450 గృహాలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేష్, డీఈ అజహర్ సయ్యద్, మండల ఎంపీపీ బుర్ర రజిత, ఎంపీటీసీలు జంగిలి శ్రీలత, పోషల అనిత, తహసిల్దార్ సదానందం, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, మేడారం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఐలయ్య పాల్గొన్నారు.

### సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దాం..

వరంగల్ వాయిస్, ములుగు : సమాజం నుంచి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా 2024 నాటికి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించేందుకు టార్గెట్ గా ఎంచుకున్నారన్నారు. ఈ వ్యాధితో ఎవ్వరూ చనిపోకూడదని, వ్యాధి వచ్చిన వారికి, నిర్ధారణ జరిగిన వారికి, కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో వైద్య సిబ్బంది డాక్టర్లు అవగాహన కార్యక్రమాలు, రోగనిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.రవీందర్, డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్స్ దుర్గారావు, సంపత్, భాస్కర్, సంపత్ రావు, రాయని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఎస్సై డిస్మిస్

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ డివిజన్ లోని కాళేశ్వరం ఎస్సైగా పనిచేస్తున్న భవనీ సేన్ పై ప్రభుత్వం సీరియస్ అయింది. ఎస్సైని డిస్మస్ చేస్తూ సర్కార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 ప్రకారం కాళేశ్వరం ఎస్సై భవనీ సేన్ ను సర్వీస్ నుంచి తొలగించింది. ఎస్సై భవాని సేన్ స్టేషన్ లో పని చేసే మహిళ కానిస్టేబుల్ ను బెదిరింపులకు గురి చేసి లైంగికదాడికి పాల్పడ్డాడు. దీనిపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించగా.. విచారణ జరిపారు. విచారణలో ముగ్గురు మహిళ కానిస్టేబుళ్లను వేధించినట్టు నిర్ధారణ అయింది. దీంతో ఎస్సైపై లైంగిక వేధింపులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఎస్సై సర్వీస్ రివాల్వర్ ను డీఎస్పీ స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలోనూ ఓ యువతితో అసభ్యంగా ప్రవర్తించడంతో సస్పెన్షన్ కు గురయ్యాడు. అయితే పోలీస్ శాఖకే మచ్చతెచ్చే పనులు చేస్తున్న ఎస్సైపై ప్రభుత్వం వేగంగా స్పందించింది. అతడిని సర్వీస్ నుంచి రిమూవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# మెట్ల బావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మెట్ల బావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని 34 వ డివిజన్ శివనగర్ లోని చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మెట్ల బావిని పర్యాటక, పురావస్తు, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మెట్లబావి పునరుద్ధరణకు చేపట్టాల్సిన చర్యల్లో భాగంగా అధికారులతో కలియ తిరుగుతూ సాంకేతికతతో సాంప్రదాయమైన పద్ధతిలో చేపట్టాల్సిన నవీకరణ పనులపై ఈ సందర్భంగా కలెక్టర్ చర్చించి పునరుద్ధరణకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో మెట్ల బావి పునరుద్ధరణ పనులకు రూ.50 లక్షలతో చేపట్టే పనులపై ఆరా తీశారు. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు మల్లు నాయక్, మల్లేశం, జీడబ్ల్యూఎంసీ ఈఈ శ్రీనివాస్, డీఈఓ వాసంతి చరిత్ర కారుడు అరవింద్ ఆర్య తదితరులు ఉన్నారు.



# నగర సమగ్రాభివృద్ధికి కృషి

**మేయర్ గుండు సుధారాణి**

**మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను సత్కరించిన మేయర్, కమిషనర్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) సమావేశ మందిరంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులకు నగరంలో చేపట్టిన, కొనసాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడానికి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ శానిటేషన్ విభాగంలో అవలంభిస్తున్న విధానాలు, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులు, స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టిన పనులు, మెప్మా సంబంధించి స్వయం సహాయక మహిళ సభ్యుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న వివిధ పథకాలు, బల్దియా సమకూర్చుకుంటున్న ఆర్థిక వనరుల గురించి ఆయా విభాగాల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాల్దీవుల కౌన్సిల్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా వారిని మేయర్, కమిషనర్లు శాలువాలతో సత్కరించి పూల మొక్కలను అందించారు. అనంతరం మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు మేయర్, కమిషనర్ లతో పాటు ఉన్నతాధికారులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులతో పాటు బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, పీఆర్ ఓ ఆయుబ్ అలీ, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, హెచ్ ఓ.రమేష్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారావు, రవీందర్, డీసీ పి.ప్రకాష్ రెడ్డి, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# చెల్లింపులు చేపట్టండి

**అధికారులకు కలెక్టర్ ప్రావీణ్య ఆదేశం**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల చేపట్టి పూర్తి చేసిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, ఇతర పనుల బిల్లులు చెల్లింపునకు కొరకు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని హరిచంద్ర నాయక్ తండ, అర్వపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టి పూర్తి చేసిన పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనుల నాణ్యతను పరిశీలించి చెల్లింపుల కొరకు బిల్లును సమర్పించాలని



సూచించారు. పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ జరిగిందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వేదవతి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై, ఎంపీడీవో ప్రవీణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ గడువు పొడిగింపు

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వల మేరకు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్లు అయిన జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడిటేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్నది. ఆ గడువు జూన్ 30 తో ముగిస్తుండగా, గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com